క్లుప్తంగా

జూద క్రీడలతో జీవితాలు నాశనం

- ఏలూరు జిల్లా ఎస్పీ రాహుల్ దేవ్ శర్మ
- ఎమ్మెల్యే డీఎన్నార్‌తో కలసి బహుమతుల ప్రదానం



కైకలూరు: సంక్రాంతి వేళల్లో సంప్రదాయ క్రీడలపై మక్కువ చూపాలని ఏలూరు జిల్లా ఎస్పీ రాహుల్ దేవ్‌శర్మ అన్నారు. స్థానిక సీతారామ ఫంక్షన్ హాలులో కైకలూరు సర్కిల్ పరిధిలోని నాలుగు మండలాల్లో సంక్రాంతి పండగ సందర్భంగా పోలీసుశాఖ నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్)తో కలసి బహుమతులను గురువారం అందజేశారు. ఎస్పీ మాట్లాడుతూ సంక్రాంతి అంటే పాడిపంటలతో, కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలన్నారు. ఎమ్మెల్యే డీఎన్నార్ మాట్లాడుతూ పోలీసులంటే ప్రజలకు మంచి మిత్రులన్నారు. రూరల్ సర్కిల్, కైకలూరు పట్టణ సీఐలు వైవీవీఎల్. నాయుడు, ఎంవీఎస్.నాగరాజు మాట్లాడుతూ కైకలూరు నియోజకవర్గం 5 పోలీసు స్టేషన్ల పరిధిలో చెడుగుడు, వాలీబాల్, షటిల్, క్రికెట్ పోటీలు నిర్వహించామన్నారు. అన్ని క్రీడల్లో కలిపి 179 జట్లు, 1474 మంది క్రీడాకారులకు నగదు బహుమతుల రూపంలో రూ.2,99,000, మెమెంటోలను ఎస్పీ, ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించామన్నారు. ఎంపీపీలు అడవి కృష్ణ, చందన ఉమామహేశ్వరరావు, రామిశెట్టి సత్యనారాయణ, ఏఎంసీ చైర్‌పర్సన్ దండే పుష్పలత, జెడ్పీటీసీ సభ్యురాలు ఈడే వెంకటేశ్వరమ్మ, రాష్ట్ర క్షత్రియ, హౌసింగ్ కార్పొరేషన్ల డైరెక్టర్లు నంబూరి శ్రీదేవి, ఘంటా సంధ్య, సర్పంచ్ దానం మేరీ నవరత్నకుమారి, బలరామరాజు, ఏసుబాబు, గుమ్మడి వెంకటేశ్వరరావు, జంపన రామలింగరాజు, కొండరాజు, భట్రాజు శివాజీ, ఆయా స్టేషన్ల ఎస్‌ఐలు గాయత్రీ, చల్లా కృష్ణ, షణ్ముఖసాయి, రామకృష్ణ, మణికుమార్ పాల్గొన్నారు.

బోనస్ పంపిణీ

రిమ్మనపూడి(పామర్రు): మండల పరిది రిమ్మనపూడి పాల సొసైటీలో సభ్యులకు గురువారం మేనేజర్ చిట్టూరి దామోదర కృష్ణ గోపీనాథ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాల ఉత్పత్తిదారుల అభ్యున్నతే ధ్యేయంగా కృష్ణామిల్క్ యూనియన్ కృషి చేస్తోందని అన్నారు. గత ఏడాది కాలానికి సొసైటీ మిగుల నిధుల నుంచి 103 మంది సభ్యులకు రూ.80, 276 పాల ఉత్పత్తిదారులకు బోనస్‌గా అందజేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు ఏ.అనిల్‌కుమార్, రూట్‌సూపర్‌వైజర్ కై లా రమేష్ బాబు, సంఘ డైరెక్టర్లు పాల్గొన్నారు.


చేతిపంపుల ఏర్పాటు

ముదినేపల్లి రూరల్: స్థానిక కైకలూరు రోడ్డులో నివాసముంటున్న ప్రజల సౌకర్యార్థం వైఎస్సార్ సీపీ నాయకుడు, మండల కో–ఆప్షన్ మెంబర్ షేక్ అల్లాభక్షు ఆర్థికసాయంతో గురువారం చేతిపంపులు ఏర్పాటు చేశారు. ఈ రోడ్డులో మంచినీటి సౌకర్యం లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. దీనిని గ్రహించిన అల్లాభక్షు సొంత సొమ్ముతో గతంలో మూడు చేతిపంపులు ఏర్పాటు చేశారు. ఈ పంపులు మంగళవారం రాత్రి అపహరణకు గురయ్యాయి. దీనితో ఆవేదన చెందిన అల్లాభక్షు ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ సూచనతో కొత్తగా మరో మూడు చేతిపంపులు ఏర్పాటు చేశారు. పంపుల ఏర్పాటుకు ముందుకు వచ్చిన అల్లాభక్షును అభినందించారు.

రైతు భరోసా కేంద్రాల పరిశీలన

కైకలూరు: రబీ సాగులో కూడా పంట వివరాలను ఈ–క్రాప్‌లో నమోదు చేయించుకోవాలని ఏలూరు జిల్లా వ్యవసాయాధికారి వై.రామకృష్ణ చెప్పారు. నియోజకవర్గంలో పలు రైతు భరోసా కేంద్రాలను ఆయన గురువారం పరిశీలించారు. కైకలూరు ఏఎంసీ ప్రాంగణంలో నిర్మించిన డాక్టరు వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్ పనితీరును కై కలూరు వ్యవసాయ సహాయ సంచాలకులు ఆర్.గంగాధరరావుతో కలసి సందర్శించారు. అనంతరం రాచపట్నం రైతు భరోసా కేంద్రాన్ని సందర్శించి ధాన్యం కొనుగోలులో ఇబ్బందులను రైతులను అడిగి తెలుసుకున్నారు. పీఎం కిసాన్ పథకంలో త్వరగా ఈకేవైసీ చేయించుకోవాలని రైతులకు సూచించారు. వీఏఏ ధర్మతేజ రికార్డులను అధికారులకు చూపించారు. మండల వ్యవసాయాధికారి ఆర్.దివ్య తదితరులు ఈ సందర్భంగా ఆయన వెంట పాల్గొన్నారు.

12 అడుగుల కొండచిలువ పట్టివేత



కైకలూరు: ఊహించని విధంగా కనిపించిన భారీ కొండ చిలువను చూసి వరహాపట్నం శివారు అగ్రహారం ప్రజలు గురువారం హడలెత్తిపోయారు. మురాల గోవిందు చేపల చెరువులో దీనిని గుర్తించారు. వెంటనే ఫారెస్టు స్నేక్ రిస్క్ టీం సభ్యులు తెనాలి సురేష్, రాజేంద్ర కిరణ్‌లకు సమాచారం అందించగా వారు కొండచిలువను బంధించారు. ఇన్‌చార్జి తహసీల్దార్ ఎండీ.ఇబ్రహం ఆదేశాల మేరకు కొండచిలువను చింతలపూడి ఫారెస్టు ఏరియాలో ఫారెస్టు సిబ్బంది వదిలిపెట్టారు.

ప్రజల హృదయాల్లో జగనన్నకు సుస్థిర స్థానం

- ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్)
- పెరికెగూడెంలో గడప గడపకు మన ప్రభుత్వం

మండవల్లి: జనం హృదయాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సుస్థిరస్థానం సాధించారని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. మండలంలోని పెరికెగూడెంలో సర్పంచ్ పెరుమాళ్ల పద్మ, ఎంపీటీసీ పెరుమాళ్ల లక్ష్మీకాంతమ్మ ఆధ్వర్యంలో డీఎన్నార్ గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ఎమ్మెల్యే ఆరా తీశారు. మూడేళ్లలో ప్రభుత్వ పథకాల ద్వారా అందించిన లబ్ధిని వివరిస్తూ బ్రోచర్‌లను అందజేశారు. గడప గడపలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి అధికారులకు సూచనలు చేశారు. రాష్ట్రంలో సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి అందుకు అనుసంధానంగా వలంటరీ వ్యవస్థను ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తూ దేశం మొత్తానికి స్ఫూర్తిగా వైఎస్ జగన్ ప్రభుత్వం నిలిచిందన్నారు. రెండు దశాబ్దాల పైబడి జగనన్న సీఎంగా కొనసాగడం ఖాయమన్నారు. ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరామదుర్గాప్రసాద్ (రాము), ముదినేపల్లి ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, వైస్ ఎంపీపీ అగస్తి ఆదివిష్ణు, మండల పార్టీ అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి చేబోయిన వీర్రాజు, బోనం శేషగిరి, యడాలి నాగేశ్వరరావు, పుట్టి సత్యనారాయణ, పాము రవికుమార్, జంపన వీరబాబు, బుర్ల భోగేశ్వరరావు, కమదన నాయనబాబు, రాజులపాటి తిరుమల యశోదనరావు, నాగదాసి థామస్, దారా రమేష్, బావిశెట్టి స్వామి, ముంగర మల్లికార్జునరావు, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బేతపూడి యేసోబురాజు, పెరుమాళ్ల సత్యనారాయణ, జంగం రాందాసు, పెరుమాళ్ల కొండారెడ్డి, పి.పెద వెంకటేశ్వరరెడ్డి, రామకృష్ణారెడ్డి, ఆంజనేయులు, ముంగర గోపాలకృష్ణ, బలే నాగరాజు, పీఏసీఎస్ చైర్మన్ బొమ్మనబోయిన గోకర్ణ పాల్గొన్నారు.



పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

పేదల ఆర్థికాభివృద్ధే లక్ష్యం

- ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్
- జమిదింటకుర్రు, కొర్నిపాడులో గడప గడపకు మన ప్రభుత్వ

జమిదింటకుర్రు (పెదపారుపూడి): పేదల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పనిచేస్తోందని, ఆ దిశగా అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. మండలంలోని జమిదింటకుర్రు, కొర్నిపాడు గ్రామాల్లో గురువారం గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించి బ్రోచర్లను అందజేశారు. జమిదింటకుర్రు గ్రామంలో సర్పంచ్ పుణుకొల్లు శివరామప్రసాద్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. రహదారి అధ్వానంగా ఉందని స్థానికులు ఎమ్మెల్యేకు తెలపగా వెంటనే స్పందించి అధికారులను పిలిచి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు.

కొర్నిపాడు గ్రామంలో..

మండలంలోని కొర్నిపాడు గ్రామంలో ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించి బ్రోచర్‌ను అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. సర్పంచ్ దూడల లోకేశ్వరీ ఎమ్మెల్యేతోపాటు పాల్గొన్నారు. తహసీల్దార్ వి.నాగభూషణం, వెంట్రప్రగడ ఎంపీటీసీ శ్రీనివాసరావు, మార్కెట్ యార్డు డైరక్టర్లు చీకుర్తి వరప్రసాద్, గోళ్ల వెంకటేశ్వరరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు తుమ్మల కోటేశ్వరరావు, జెడ్పీటీసీ మూల్పూరి హరీ ష. సర్పం చ్ పుణుకొల్లు శివరామ ప్రసాద్, పాతూరి రమేష్, గోళ్ల సోమేశ్వరరావు, అప్పికట్ల ఆశాజ్యోతి పాల్గొన్నారు.

శాశ్వత భూహక్కు పట్టాల పంపిణీ

జమిదింటకుర్రులోజగనన్న శాశ్వత భూహక్కు పట్టాలను రైతులకు అందజేశారు. తహసీల్దార్ నాగభూషణం పాల్గొన్నారు. గ్రామంలో నాడు–నేడు ఫేజ్–2 కింద గ్రామంలో సుమారు రూ.16 లక్షలతో నిర్మిస్తున్న అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్, గ్రామ సర్పంచ్ పుణుకొల్లు శివరామప్రసాద్ కలిసి శంకుస్థాపన చేశారు. ఐసీడీఎస్ సీడీపీవో భానుశ్రీ, సూపర్‌వైజర్ శివనాగమణి, గ్రామ సర్పంచ్ పుణుకొల్లు శివరామప్రసాద్, అలుగు జ్యోతి, ఏఈ షహనజ్, మూల్పూరి హరీష, వైఎస్సార్ సీపీ నేతలు పాల్గొన్నారు.



జమిదింటకుర్రులో లబ్ధిదారునికి బ్రోచర్ అందజేస్తున్న ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్

ఉల్లాసంగా సంక్రాంతి సంబరాలు

గుడివాడటౌన్: స్థానిక షా గులాబ్ చంద్ ప్రథమశ్రేణి గ్రంథాలయంలో తెలుగు భాషా వికాస సమితి ఆధ్వర్యంలో రంగ వల్లుల పోటీలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన బ్రహ్మకుమారి సమాజం ప్రతినిధి కుమారి శైలజ మాట్లాడారు. నాగమణి, ఇందిరా రాణి, కామాక్షిలు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించారు.తెలుగుభాషా వికాస సమితి కన్వీనర్ డీఆర్‌బీ ప్రసాద్, మోహన్‌బాబు, ప్రవల్లిక పాల్గొన్నారు.

పమిడిముక్కల: తాడంకి సచివాలయంలో సర్పంచ్ జంపాన ధనలక్ష్మి ఆధ్వర్యంలో గురువారం సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. జెడ్పీటీసీ యేనుగ వెంకట రమణకుమారి, ఎంపీటీసీ కూచిపూడి శ్రీలక్ష్మి, కార్యదర్శి సునీత, పార్టీ నాయకులు యేనుగ మస్తాన్‌రావు, కంభపు రాంబాబు పాల్గొన్నారు.

మహిళల అభ్యున్నతికి సీఎం జగన్ కృషి

అడ్డాడ (పామర్రు): మహిళల అభ్యున్నతే ప్రధాన ధ్యేయంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తోందని వైఎస్సార్ సీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు కై లే జ్ఞానమణి అన్నారు. మండలంలోని అడ్డాడ గ్రామంలో గ్రామ సర్పంచ్ పామర్తి త్రినేత్రి, పీఏసీఎస్ అధ్యక్షుడు బలుసు హరికిరణ్‌ల ఆధ్వర్యంలోమండల స్థాయిలో రెండు రోజులు నిర్వహించిన ముగ్గుల పోటీలు గురువారంతో ముగిశాయి. జ్ఞానమణి మాట్లాడుతూ రానున్న కాలంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని, ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్‌ను ఆశీర్వదించాలని కోరారు. అనంతరం ముగ్గుల పోటీల్లో ప్రథమ స్థానం సాధించిన పామర్రుకు చెందిన కే.శివపార్వతికి పామర్తి త్రినేత్రి, బలుసు హరికిరణ్‌ల సౌజన్యంతో కొనుగోలుచేసిన రూ.18 వేల విలువైన ఫ్రిజ్‌లను అందజేశారు. ద్వితీయ స్థానం సాధించిన జమీగొల్వేపల్లికి చెందిన ఎల్‌సత్యవతికి పెనుమాల శ్రీనివాసరావు సౌజన్యంతో సుమారు రూ.13 వేల విలువగల శామ్‌సంగ్ టీవీని బహూకరించారు. తృతీయ బహుమతిగా శరీకల్వపూడి గ్రామానికి చెందిన భార్గవికి గ్రామ ఉపసర్పంచ్ రాజ్‌కుమార్, ప్రదీప్ సౌజన్యంతో సుమారు రూ.8 వేల విలువగల గ్రైండర్‌ను అందజేశారు. పోటీల్లో పాల్గొన్న 60 మందికి కన్సొలేషన్ బహుమతులను జురుపువరం గ్రామానికి చెందిన అంజిబాబు, హనుమాన్‌ల సౌజన్యంతో అందజేశారు. ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, జెడ్పీటీసీ కే.స్వరూపరాణి, వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, ఎంపీటీసీలో టీ శ్రీనివాసరావు, కె నాగమల్లేశ్వరరావు, కాకొల్లరాజ్యలక్ష్మి, మహేష్, పార్టీనాయకులు పీ త్రినేత్రి, పీ వెంకటేశ్, ప్రసాద్, వల్లభనేని బుల్లిబాబు, నాని పాల్గొన్నారు.

ముదినేపల్లి రూరల్: మండలంలోని వడాలి శ్రీసు జగన్నాథస్వామి ఆలయ ఆవరణలో ముగ్గుల పోటీలు జరిగాయి. సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలకు ఆలయ చైర్మన్ మద్రివాడసుబ్బలక్ష్మీ ఆధ్వర్యంలో నిర్వహించారు.



ముగ్గుల పోటీలో ప్రథమ బహుమతి సాధించిన మహిళకు ఫ్రిజ్‌ను బహూకరిస్తున్న జ్ఞానమణి

క్రీడలు జీవితంలో భాగం కావాలి

కైకలూరు: చదువుతోపాటు క్రీడలు విద్యార్థుల జీవితంలో భాగం కావాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. కైకలూరు వైవీఎన్నార్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో సీనియర్ క్రికెటర్లు డీఎన్నార్ సిరీస్ పేరుతో ఏర్పాటు చేసిన టెన్నిస్ బాల్ టోర్నమెంటును ఎమ్మెల్యే గురువారం ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినాన యువత జూదాలకు ఆకర్షితులు కాకుండా ప్రతి ఏటా క్రికెట్ పోటీలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. నిర్వాహకులు నిమ్మల సాయి మాట్లాడుతూ కేవలం 8 మంది క్రీడాకారులు 8 ఓవర్లతో ఒక్కో మ్యాచ్ జరుగుతుందన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా రూ.25 వేలు, రూ.15 వేలు, రూ.10 వేలు నగదు అందిస్తామన్నారు. ఆటలో ప్రతిభ చూపిన క్రీడాకారులకు నగదు బహుమతులు ఉంటాయన్నారు. తలారి జాన్, కూనవరపు సతీష్, బోయిన శ్రీనివాసరావు, పానెం కిషోర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

వివేకానంద జీవితం ఆదర్శనీయం

పామర్రు: స్వామి వివేకానంద 180వ జయంతిని స్థానిక ఫొటో స్టూడియో వద్ద పామర్రు కళా పరిషత్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథి ఘంటసాల వెంకటేష్ పాల్గొన్నారు. స్వామి వివేకానంద భారతీయ ఆధ్యాత్మిక గురు పరంపరలో మొదటి స్థానం అలంకరించారన్నారు.కళా పరిషత్ అధ్యక్షులు ఎస్.త్రివిక్రమరావు, ఉపాధ్యక్షులు దాసరి వెంకటరత్నం,గౌరవ డైరెక్టర్లు ఆర్.సూరిబాబు, ఎం.వెంకటేశ్వరరావు, ఎస్ బేనర్జి, పీ. నరసింహారావు, ఎం.హరిబాబులు పాల్గొన్నారు.

గుడివాడటౌన్: స్వామి వివేకానందను యువత ఆదర్శంగా తీసుకోవాలని ప్రణవాశ్రమ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్థైర్యానంద సరస్వతి అన్నారు. భారత్ వికాస పరిషత్ ఆధ్వర్యంలో గురువారం స్వామి వివేకానంద జయంతి నిర్వహించారు. తొలుత నెహ్రూచౌక్ లోని ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం మొక్కలు నాటారు. వికాస పరిషత్ పట్టణ అధ్యక్షుడు మెరుగుమాల బ్రహ్మయ్య, జిల్లా మాజీ అధ్యక్షులు డీ శ్యామ్‌బాబు, బొగ్గారపు తిరుపతయ్య, దండమూడి సీతారామస్వామి, చిన్నం గంగాధర్, కోనా రామారావు పాల్గొన్నారు.

మండవల్లి: స్వామి వివేకానంద బోధించిన మార్గాన్ని యువత స్ఫూర్తిగా తీసుకోవాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. గురువారం ఇండియన్ బ్యాంక్ వద్ద స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకుని యువజన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ ఎల్ఎస్ భాస్కరరావు, బ్యాంక్ మేనేజర్ దుర్గారావు, గ్రంథాలయాధికారి షేక్ పర్వీన, యువకులు పాల్గొన్నారు.

స్వామి వివేకానందుని బోధనలు ప్రజలకు ఆచరణీయమని లావేటి వీరశివాజీ పేర్కొన్నారు. మండలంలోని చింతపాడు గ్రామంలో ఉన్న వివేకానందుని విగ్రహం వద్ద సర్పంచ్, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఘంటసాల వెంకటేశ్వరరావు, తుంపాల సాయి, సమయం ఏసుబాబు, కోటేశ్వరరావు, నాగేశ్వరరావు, ఆనందబాబు పాల్గొన్నారు.

ముదినేపల్లి రూరల్: యువతకు మార్గదర్శకుడైన స్వామి వివేకానంద జయంతిని స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద గురువారం ఘనంగా నిర్వహించారు. గతంలో పంచాయతీ కార్యదర్శిగా పనిచేసిన ఏఎస్ఆర్‌కేఎల్ ప్రసాద్ సొంత వ్యయంతో మండల పరిషత్ కార్యాలయంలో గాంధీ, వివేకానందుని విగ్రహాలు ఏర్పాటు చేశారు. వివేకానందుడి విగ్రహానికి ప్రసాద్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండల పరిపాలనాధికారి రమణారావు, చెన్నంశెట్టిసోమేశ్వరరావు, ప్రకాష్ పాల్గొన్నారు.

గుడ్లవల్లేరు: జాతి నిర్మాణానికి యువతీ యువకులు పని చేయాలని భారత వికాస్ పరిషత్ రాష్ట్ర సలహాదారు చోడవరపు విజయకుమార్ అన్నారు. స్వామీ వివేకానంద జయంతిని పురస్కరించుకుని సింగలూరులోని యువజన దినోత్సవాల్ని గురువారం భాగ్య విదాత చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ బండారు శ్యామ్‌కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వివేకానంద స్వామి విగ్రహానికి నివాళులర్పించారు. విద్యార్థులు, వృద్ధులకు వస్త్ర దానం చేశారు. హైదరాబాదు దిల్‌సుఖ్ నగర్ శుభం చిల్డ్రన్స్ వేర్ అధినేత కౌశిక్ కృష్ణ ఆర్థికసాయంతో నిర్వహించినట్లు డాక్టర్ శ్యామ్‌కుమార్ తెలిపారు. బీవీపీ ప్రతినిధి రూప్‌చంద్ జైన్, ఉప సర్పంచి నందం శ్రీనివాసరావు, నాగ మల్లేశ్వరరావు, పైడేశ్వరరావు, లయన్స్ అధ్యక్షుడు ఆదినారాయణ, సోమ రాజు పాల్గొన్నారు. అంగలూరులో సర్పంచి మేడేపల్లి రవికుమార్, ఉప సర్పంచి త్రిపురనేని సురేష్ వివేకానందునికి నివాళులర్పించారు.



వివేకానంద చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న కళా పరిషత్ సభ్యులు

సంక్షిప్తంగా..

లంక భూముల సాగు రైతులకు మేలు చేస్తాం

తోట్లవల్లూరు: లంకల్లోని సొసైటీ భూములు సాగు చేసుకుంటున్న నిరుపేద రైతులకు ప్రభుత్వం మేలు చేస్తుందని జెడ్పీటీసీ సభ్యుడు జొన్నల రామ్మోహన్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. స్థానిక నార్తువల్లూరు గ్రామ సచివాలయం వద్ద సొసైటీ బీసీ రైతుల గ్రామసభ గురువారం జరిగింది. ఎప్పుడో ఏర్పడిన సొసైటీలకు సంబంధించి సరైన రికార్డు లేదని, సాగులో ఉన్న లబ్ధిదారుల గుర్తింపు ద్వారా రికార్డు తయారీకి అవకాశం ఏర్పడిందని రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మండల వ్యాప్తంగా 22 సొసైటీలు, 1500 ఎకరాల్లో 3 వేల మంది రైతులు సొసైటీ భూములు సాగు చేసుకుంటున్నట్లు తహసీల్దార్ కట్టా వెంకటశివయ్య తెలిపారు. గ్రామసభ ఆమోదం తరువాత సాగులో ఉన్న రైతుల వివరాలతో నివేదికను జిల్లా అధికారులకు పంపుతామని చెప్పారు. పాములలంక సర్పంచ్ శీలం రమేష్, మాజీ వైస్ ఎంపీపీ పీఎస్ కోటేశ్వరరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు పడమట హరిప్రసాద్, వీఆర్‌ఓలు బండి నాగేశ్వరరావు, అసదుల్లా పాల్గొన్నారు.

కోడిపందేల నిరోధానికి చర్యలు

తోట్లవల్లూరు: కోడిపందేల నిరోధానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తహసీల్దార్ కట్టా వెంకటశివయ్య తెలియజేశారు. స్థానిక కార్యాలయంలో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. కోడిపందేలు, జూదం నియంత్రణకు వీఆర్‌ఓ, మహిళా పోలీసు, వెటర్నరీ అసిస్టెంట్, కానిస్టేబుల్‌తో గ్రామ స్థాయిలో టీంలు ఏర్పాటు చేసినట్లు వెంకటశివయ్య తెలిపారు. మండల స్థాయిలో తహసీల్దార్, ఎస్‌ఐ, ఈఓపీఆర్‌డీ, పశువైద్యునితో ప్రత్యేక బృందం ఏర్పాటు చేశామన్నారు. గ్రామాల్లో కోడిపందేలు, పేకాట ఆడే వారిపై కఠినచర్యలు తప్పవని వెంకటశివయ్య హెచ్చరించారు. ఎస్‌ఐ రమేష్, డీటీ ధనలక్ష్మి, పశువైద్యాధికారి ప్రకాష్, మండల సర్వేయర్ సురేష్, వీఆర్‌ఓలు పాల్గొన్నారు.

లైంగిక వేధింపులకు పాల్పడితే చర్యలు

గుడివాడరూరల్: బాలికల పట్ల లైంగిక వేధింపులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని టూటౌన్ సిఐ బి.తులసీధర్ హెచ్చరించారు. పట్టణంలోని 14వ వార్డు బాపూజీనగర్‌లోని పంచవటి కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో కిషోర బాలికలకు టూటౌన్ సీఐ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును గురువారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో దిశ యాప్‌పై అవగాహనను కల్పించాలని టీచర్లకు సూచించారు. బాల్య వివాహాలు చేస్తే చట్టపరమైన తీసుకుంటామన్నారు. సూపర్‌వైజర్ భవానీ, అంగన్‌వాడీ కార్యకర్త వై.గీత, కిషోర బాలికలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఉల్లాసంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

పమిడిముక్కల: తాడంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం జరిగింది. 1994–95 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులంతా ఒకరినొకరు పరిచయం చేసుకొని చదువుకొనే రోజుల్లో జరిగిన సంఘటనలను గుర్తు చేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సత్కరించారు. ఆటపాటలతో ఉత్సాహంగా, ఉల్లాసంగా గడిపారు. గత ఏడాది పదో తరగతి అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థికి నగదు బహుమతి అందజేశారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.

గురువులకు పూర్వ విద్యార్థుల సత్కారం

గుడివాడటౌన్: స్థానిక బైపాస్‌రోడ్ లోని మాంటిస్సోరి తెలుగు మీడియం ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం గురువారం ఘనంగా జరిగింది. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని వివిధ ప్రాంతాల్లో ఉద్యోగ, వ్యాపార, ఇతర వృత్తులలో స్థిరపడినవారు పట్టణానికి విచ్చేసిన సందర్భంగా పదవ తరగతి 2004–05 బ్యాచ్ విద్యార్థులు కలయిక నిర్వాహకులు ఏర్పాటు చేశారు. తమకు విద్య నేర్పిన గురువులు ఎన్ఎస్ ప్రసాదు, రాజేశ్వరి, పద్మావతి, మాంటిస్సోరీ కరస్పాండెంట్ రమాదేవి, కార్యదర్శి శారదలను సత్కరించారు.

ప్రతిభావంతంగా పనిచేయాలి

గుడ్లవల్లేరు: విద్యారంగంలో మారుతున్న పరిణామాల రీత్యా ఉపాధ్యాయులు ప్రతిభావంతంగా పని చేయాలని కృష్ణా, గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు అన్నారు. గురువారం గుడ్లవల్లేరు పాలశీతల కేంద్ర ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ఏపీ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా స్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. నూతన కమిటీ ఎన్నికతో పాటు తమ ఫెడరేషన్‌కు చెందిన వివిధ తీర్మానాలను నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ బి.నాగేశ్వరరావు, యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కృష్ణ సుందరరావు, సభ్యుడు ఉమామహేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు బి.కనకరావు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణించడం అభినందనీయం

గుడివాడ రూరల్: సచివాలయ ఉద్యోగులు క్రీడల్లో ప్రతిభ కనబర్చి విజేతలుగా నిలవడం అభినందనీయమని ఎంపీపీ గద్దే పుష్పరాణి పేర్కొన్నారు. మండల పరిధిలోని రామనపూడి సచివాలయం ఉద్యోగులకు సంక్రాంతి సంబరాల క్రీడా పోటీల్లో విజేతగా నిలిచిన రామనపూడి సచివాలయ ఉద్యోగి గుంజా చందుకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీపీ బహుమతి అందజేశారు. జెడ్పీటీసీ సభ్యుడు గోళ్ల రామకృష్ణ మాట్లాడుతూ సంక్రాంతి సంబరాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని, దీనిలో భాగంగానే ఉద్యోగులకు కూడా పలు పోటీలు నిర్వహించి వారిలో ఒత్తిడి తగ్గించేందుకు కృషి చేస్తుందన్నారు. ఈవోపీఆర్డీ దేవరపల్లి వెంకటేశ్వరరావు, సచివాలయ ఉద్యోగులు, మండల పరిషత్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పేకాట, కోడిపందేలు నిర్వహించొద్దు

గుడ్లవల్లేరు: తెలుగు సంప్రదాయ బద్ధంగా సంక్రాంతిని పండగను ప్రశాంత వాతావరణంలో పల్లెల్లో ప్రజలు జరుపుకోవాలని తహసీల్దార్ అబ్దుల్ రెహ్మాన్ మస్తాన్ అన్నారు. పేకాట, కోడి పందేలకు నిర్వహణకు వ్యతిరేకంగా డోకిపర్రు గ్రామ సచివాలయంలో అవగాహనా సదస్సులో మాట్లాడారు. పేకాట, కోడి పందేలను నిర్వహించటం చట్ట రీత్యా నేరమన్నారు. పందేలను నిర్వహించే నిర్వాహకులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామ కార్యదర్శి సూదాబత్తుల రమేష్, సర్పంచి గోసాల జ్యోతి, రైటర్ పి.కమలాకర్, స్థానికులు పాల్గొన్నారు.

ముగ్గురు అధ్యాపకులకు డాక్టరేట్లు

గుడ్లవల్లేరు: శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కాలేజీలో అధ్యాపకులుగా పని చేస్తూ కంప్యూటర్ సైన్స్, ఎన్విరాన్మెంటల్ సైన్సెస్, కెమిస్ట్రీ విభాగాల్లో పరిశోధనలు చేసిన అధ్యాపకులు సల్మా బేగం, ఎం.శ్రీనివాసులు, వై.సుబ్బారావుకు జేఎన్‌టీయూకే, ఆంధ్ర, నాగార్జున విశ్వవిద్యాలయాల ద్వారా డాక్టరేట్లు లభించాయి. వీరిని గురువారం ఆ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.ప్రసాద్ అభినందించారు. కాలేజీ చైర్మన్ డాక్టర్ వల్లూరుపల్లి నాగేశ్వరరావు, కార్యదర్శి సత్యనారాయణరావు, సహ కార్యదర్శి రామకృష్ణ, సలహాదారు డాక్టర్ పి.రవీంద్రబాబు, డైరెక్టర్ డాక్టర్ బి.కరుణకుమార్, వైస్ ప్రిన్సిపాల్ కోదండ రామారావు, అధ్యాపకులు అభినందించారు.